# విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న నరేందర్ రెడ్డి

**వర్ధన్నపేట మార్చి 17 (ఆంధ్రప్రభ)** విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలని,విజయానికి కావలసిన వనరులను కల్పించి వారిని సమాజంలో మందంజలో నిలపవలసిన బాధ్యత తల్లి దండ్రుల మీద ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ఇ) వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని రకాల చేయూతనిస్తారని,ఆ చేయూతను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకున్నట్లయితే విజయ పరంపరను అనుభవిస్తారని,అత్యుత్తమ స్థానాలలో స్థిరపడేందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతోపాటు కావలసిన వనరులను సైతం సమకూర్చి వారికి అందించి అగ్రగామిగా నిలుపుతూ ఉండడం చాలా హర్షదాయకమని చెప్పారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాలు చాలా గొప్ప గొప్పవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విద్యార్థులు వార్షిక ప్రణాళికలో రూపొందించిన విషయాలను తప్పనిసరిగా నేర్చుకొని విషయాలలో పట్టు సాధించాలని సూచించారు.వార్షిక ప్రణాళిక భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవ పోటీలలో,పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

### - బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

### - ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్

**కార్పొరేషన్ ,మార్చి 17 (ఆంధ్రప్రభ) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కారనిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా....ఇంజనీరింగ్....24,,హెల్త్ అండ్ సానిటేషన్ 04,.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...10టౌన్ ప్లానింగ్...46,మంచినీటి సరఫరా 4మొత్తం 88 అందాయి. అనారోగ్యంతో ఉన్న .. ఉద్యోగం వారసుడికి ఇవ్వండి...( మైదం మల్లయ్య.. వాటర్ మెన్) వరంగల్ మహానగరపాలక సంస్థ నీటి సరఫరా విభాగంలో.. వాటర్ మెన్ గా తిమ్మాపురం ఏరియాలో పనిచేస్తున్నారు.. తనకు ఆరోగ్యం బాగాలేదని, డాక్టర్ ఫిట్నెస్ సర్టిఫికెట్ సైతం సమర్పించడం జరిగిందని..



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని

గత మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న.. స్పందించడం లేదన్నారు. తన స్థానంలో తన కుమారుడు మైదం అనిల్ కు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి బయలజిస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అప్త మిత్రుడు అకాల మరణం పట్ల తీవ్ర భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి



పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

**ఐనవోలు, మార్చి 17 (ఆంధ్రప్రభ) :** మండలంలోని పంథని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి. సోమేశ్వర్ రావు అనారోగ్యం తో అకాలమరణం చెందారు.విషయంతెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పంథిని లోని వారి స్వగృహానికివెల్లిసోమేశ్వరరావు పార్థివ దేహానికి పూల మాల వేసి తీవ్ర భావోద్వేగానికి గురై కుటుంబ సభ్యులను ఓదారుస్తూ, శోక సంద్రంలో నివాళులర్పించారు.అర్బన్ కో. ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్ రావు పార్థివా దేహము కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించినారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బీజేపీ మండల,గ్రామ సీనియర్ నాయకులు కరిమిళ్ల పూర్ణ చందర్ రావు, పిన్నింటి సుధాకర్ రావు, అర్షనపల్లి రాంగోపాల్ రావు, పిన్నింటి అమరేందర్ రావు, రాంనగర్ మాజీ సర్పంచ్ బోయినపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ మండల సత్యం కార్యకర్తలుతదితరులు ఉన్నారు.

# మహిళలు మానవ అక్రమ రవాణా ఆపడానికి కృషి చేయాలి

### మానవ అక్రమ రవాణా పై అప్రమత్తంగా ఉండాలి

### డిఆర్డిఏ సెర్ప్ ఏపిఎంలు వేణు,కిరణ్

**వర్ధన్నపేట మార్చి 17 (ఆంధ్రప్రభ)** మానవ అక్రమ రవాణా పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సెర్ప్ ఏపిఎం వీర్ల వేణు ట్రైనర్ రాయపర్తి ఏపీఎం కిరణ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో బృందావన మండల సమైక్య కార్యాలయంలో ప్రతినిధులకు,వివోఏలకు (హ్యూమన్ ట్రాఫికింగ్) మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సమావేశానికి రాయపర్తి ఏపిఎం కిరణ్ వర్ధన్నపేట ఏపీఎం వేణులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కొంతమంది మోసపూరితమైన వ్యక్తులు మాయ మాటలతో అమాయకులను టార్గెట్ చేసి,బాండెడ్ లేబర్ గా,సెక్స్ వర్కర్లుగా మార్చుతున్నారని తెలిపారు.అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిస్సహాయులైన పేదలను వారి అవసరాలను ఆసరా చేసుకుని ఉద్యోగ అవకాశాల పేరుతో మహిళలు,బాలికలను డబ్బు ఏరా చూపి వివిధ నగరాలలో అమ్ముతున్నట్లు తెలిపారు. చిన్నారులను కిడ్నాప్ చేసి బిక్షటన చేస్తున్నారు మరికొందరు అవయవాల మార్పిడికి,లైంగిక అవాంఛ తీర్చుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మానవ అక్రమ రవాణా నిర్మూలించుటకు మహిళలందరూ సంకటితం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల సమైక్య ప్రతినిధులు అరుణ పల్లవి సునీత,రజిత,సీసీలు గోలి కొమురయ్య,రమేష్ వివిధ గ్రామాల వివోల ప్రతినిధులు కట్ట రజిత,శ్వేత,నజీమా,అనిత,సరిత, మౌనిక,పద్మ,మంజుల,శోభ,వివోఏలు హైమా,బిర్రు దయాకర్,పద్మ,రమ,కవిత,కత్తి,స్రవంతి,శోభ,సుభద్ర,ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి,మురళి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను అధికారులు పరిష్కరించాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ కలెక్టరేట్ , మార్చి 17(ఆంధ్రప్ర)** వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఉపాధి అధికారి మల్లయ్య, డీఎంహెచ్ఓ ఏ. అప్పయ్య, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జడ్పీ సీఈవో విద్యాలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, హన్మకొండ, కాజీపేట తహసీల్దార్లు శ్రీపాల్ రెడ్డి, బావుసింగ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 20న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

**హన్మకొండ కలెక్టరేట్, (ఆంధ్రప్రభ)** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈనెల 20న ములుగు రోడ్డు, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ వద్ద నున్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సీ, ఆక్సీస్ బ్యాంకుల్లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాలు ఉండి, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన యువతి యువకులు అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు ఆ రోజు ఉదయం 11గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9848895937లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. మల్లయ్య సూచించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

**ఎల్కతుర్తి, మార్చి 17 (ఆంధ్రప్రభ)** గత ప్రభుత్వాలు పేరుకే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో జాప్యం చేస్తేంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలోకి ఇచ్చినటువంటి హామీలను దశల వారిగా అమలు చేస్తూ కామారెడ్డి డిక్లరేషన్ బిసి కులగణన హామీ ప్రకారంగా కులగణన చేపట్టిన అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలోప్రవేశపెట్టినందుకు సింగిల్ విండో మాజీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం రోజున విలేకరుల సమావేశంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా కులగణన చేసి బీసీలకు విద్య,స్థానిక సంస్థ,ఉద్యోగాల్లో 42 శాతము రిజర్వేషన్ ను కల్పిస్తూ శాసనసభలో ప్రవేశపెట్టినందుకు గాను అందులో మా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా మేము గర్వపడుతున్నామని అన్నారు. ఒక బీసీ బిడ్డగా హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదం తెలిపే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మాజీ మండల యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, గోడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్, కడారి సురేందర్, కోరే పున్నం, మాటూరు సారయ్య, అంబాల ప్రశాంత్, (కిట్టు) జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, శ్రీపతి బుచ్చి రాములు గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 మార్చి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513837 | చిర్ర వీరన్న | తండ్రి వెంకన్న చిర్ర | ఇంటి నెంబరు 1-64, అమ్మపాలెం, డోర్నకల్, వరంగల్, ఆంధ్రప్రదేశ్- 506381 | 14-11-2024 | 821,725.53 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942513858 | వంగ శ్రీవల్లి | తండ్రి మల్లేష్ | ఇం.నెం. 4-102, రంగశాయిపేట, మహబూబాబాద్ నదివాడ పి ఓ నదివాడ వరంగల్, ఆంధ్రప్రదేశ్- 506101 | 16-11-2024 | 60,560.44 |

**వేలం తేది : 27 మార్చి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్